కృష్ణానదిలో అస్థికల నిమజ్జనం

అపరకర్మలభ వనంలో పిండ ప్రదానం చేస్తున్న దృశ్యం

ఇటిక్యాల, మార్చి 4: బీచుపల్లి క్షేత్రంలోని కృష్ణా నది పుష్కరఘాట్ వద్ద నదిలో సోమవారం సీఆర్పీఎఫ్ అదనపు డీజీపీ కృష్ణ తండ్రి అస్థికలను నిమజ్జనం చేశారు. కొన్ని రోజుల కిందట చనిపోయిన తనతండ్రి జగదీశ్వర్ అస్థికలను నదిలో నిమజ్జనం చేసేందుకు రాగా.. పుష్కరఘాట్ పురోహితుడు అనిల్‌శర్మ అస్థికల నిమజ్జనం జరిపించారు. ఈయన వెంట ఉండవెల్లి ఎస్సై మహేశ్ పురోహితులు తదితరులు ఉన్నారు.

అలంపూర్ క్షేత్రంలో వైభవంగా కుంభాభిషేకం

మహాకుంభాభిషేకంలో పాల్గొన్న ఆలయ పాలకమండలి సభ్యులు

అలంపూర్, మార్చి 4: దక్షిణకాశీ అలంపూర్ క్షేత్రంలో మహా కుంభాభిషేకాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు. మహా శివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని సోమవారం 35మంది రుత్వికులతో మహాకుంభాభిషేకం నిర్వహించారు. యాగశాలలో గోమాత పూజల అనంతరం ఉభయ ఆలయాల్లో ఆనతి స్వీకరణ, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహవచనం, రుత్విక్వరణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కుంభాభిషేక మహోత్సవం బ్రహ్మశ్రీ అవ్వారి శ్రీనివాస్ శాస్త్రి నేతృత్వంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ పాలక మండలి చైర్మన్ చిన్నకృష్ణయ్యనాయుడు, ఈవో పురేందర్‌కుమార్, ఆలయ ముఖ్యఅర్చకుడు ఆనంద్‌శర్మ తెలిపారు.

ముగిసిన సప్తాహ భజనలు

భజన బృందాలనుస న్మానిస్తున్న ఆలయ పాలక మండలి చైర్మన్ చిన్న కృష్ణయ్య

అలంపూర్, మార్చి 4: దక్షిణకాశీ, అయిదో శక్తిపీఠం జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాల్లో వారం రోజుల కిందట మొదలైన సప్తాహ భజనలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఈవో పురేందర్‌కుమార్, ఆలయ పాలక మండలి చైర్మన్ చిన్న కృష్ణయ్య నాయుడు భజన బృందాలను సన్మానించారు. 18ఏండ్లుగా అలంపూర్ క్షేత్రంలో సప్తాహ భజనలు కొనసాగిస్తున్నట్లు ఈవో, చైర్మన్ తెలిపారు. అయితే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహాశివరాత్రి వరకు జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర భజన బృందం సప్తాహ భజనలు కొనసాగిస్తామని భజన బృందం తెలిపింది.

పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గేర హుస్సేన్

మాట్లాడుతున్నఎమా ర్పీఎస్‌రా ష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గేర హుస్సేన్

రాజోళి, మార్చి 4: రాష్ట్రంలో పారిశుధ్య కార్మికులను అన్నివిధాలా వాడుకుంటూ అన్యాయం చేస్తుందని, ప్రభుత్వం వారిని పర్మినెంట్ చేసి ఆదుకోవాలని ఎమార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గేర హుస్సేన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎమార్పీ భవనంలో తెలంగాణ ఎమార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ ఆదేశాల మేరకు నవీన్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కల్లుగీత, బీడీ, చేనేత కార్మికులను, కులవృత్తులను ప్రోత్సహిస్తూ పింఛన్ మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా మాదిగ కులవృత్తులను ప్రోత్సహిస్తూ రూ.5వేల పింఛన్ అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికుల సమస్యలపై ఏప్రిల్ 13న చల్లో హైదరాబాద్ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి డప్పు, చెప్పు, పారిశుధ్య కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాజోళి ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా భాస్కర్, ఉపాధ్యక్షుడిగా అనిల్, ప్రధాన కార్యదర్శులుగా భీసన్న, పురుషోత్తంతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమదాస్, లక్ష్మణ్, నరేశ్, జిలా కోఆప్షన్ సభ్యుడు నిషాక్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

పాన్‌గల్,మార్చి 4 : వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కోటేశ్వర్, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కేతేపల్లి గ్రామాన్ని అధికారులు సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలుసమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత పాటించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో అన్నదానం

శ్రీశైలంలోఅన్నదానం చేస్తున్న పెద్దచింతరేవులఆ ంజనేయస్వామి ట్రస్ట్ బృందం

ధరూరు, మార్చి 4 : శ్రీశైలంలో శివ భక్తులకు పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి అన్నదానం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు తెలిపారు. సోమవారం ఆలయ అర్చకులు ఆద్యకేశావాచార్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఐదురోజులపాటు గత పన్నెండు ఏండ్లుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపుగా 20వేల మంది భక్తులు అన్నదానంలో పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

● జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల,మార్చి 4 : జిల్లాలోని అలంపూర్‌లో మహాశివరాత్రి, కుంభాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ, మున్సిపల్, పోలీస్, విద్యుత్, వైద్య, రోడ్లు,భవనాలు తదితర శాఖల అధికారులతో ఏర్పాట్ల విషయంపై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకొని శివాలయాలకు అధిక సంఖ్యలో భక్తులు దర్శనం కోసం వస్తుంటారని అందుకు అనుగుణంగా ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 12ఏండ్ల ఓసారి వచ్చే మహా కుంభాభిషేకం కార్యక్రమాలు ఈనెల 4 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తారని, ఉత్సవాల సందర్భంగా 8వ తేదీ శుక్రవారం మహాశివరాత్రి, మహాకుంభాభిషేకం మహోత్సవ దర్శనార్థమై వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీరు, పార్కింగ్, నిరంతర విద్యుత్, వైద్యసదుపాయ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్సవాల రోజు ఎలాంటి తోపులాట జరగకుండా తుంగభద్ర నది పుష్కరఘాట్‌లో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులకు ఆదేశించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే అలంపూర్ ఎస్సై 8712670285, సీఐ 8712670286 నెంబర్‌కు అత్యవసర సేవలకు దేవాదాయశాఖ ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ 08502241327ను భక్తులు సంప్రదించాలని సూచించారు. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 102,108 వాహనాలను ఆలయం వద్ద ఏర్పాటు చేయాలన్నారు.హెల్త్ క్యాంప్‌లో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. మెడికల్ సిబ్బంది 24గంటలు అందుబాటులో ఉంచాలన్నారు. తుంగభద్ర నది పుష్కర ఘాట్‌లో ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారులకు ఆదేశించారు. అలంపూర్ చౌరస్తా నుంచి అలంపూర్ వరకు మూడు బస్సులను కర్నూల్ నుంచి అలంపూర్ వరకు ఏడు అదనపు బస్సులను నడిపించాలని డిపో మేనేజర్‌ను ఆదేశించారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులతోపాటు వీధి దీపాలు నిరంతరం వెలిగేలా చూడాలన్నారు. ఫైర్ ఇంజిన్ ఏర్పాటు చేయాలని అగ్నిమాపక సిబ్బందికి ఆదేశించారు. ప్రధాన రహదారులపై గుంతలను పూడ్చివేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. సమావేశంలో ఈవో పురేందర్ వైద్యాధికారి శశికళ, మిషన్‌భగీరథ అధికారి శ్రీధర్‌రెడ్డి, డీఎస్పీ సత్యనారాయణ, ఆర్టీసీ డీఎం మంజుల, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్నకలె క్టర్ సంతోష్

రక్తదానశి బిరంవిజ యవంతం

చిన్నంబావి, మార్చి 4 : మండలకేంద్రంలో దుకాణ సముదాయ యజమానుల ఆధ్వర్యంలో నిస్వార్థ అర్గనైజేషన్ వారు సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైనట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా దుకాణా సముదాయ యజమానులు మాట్లాడుతూ ప్రమాదంలో ఉన్న ప్రతి ఒక్కరికీ రక్తం ఎంతో అవసరమవుతుందని అందుకు నిస్వార్థ అర్గనైజేషన్ ద్వారా రక్త నిల్వలు సేకరించి అవసరమైన వారికి అందజేస్తారమన్నారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. శిబిరంలో మొత్తం 34మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ కల్యాణ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, మోహన్, రాజ్‌కుమార్, నరేందర్‌గౌడ్, దుకాణ సముదాయాల యజమానులు రంజిత్, మాసుమ్, సుమంత్, శివ, విజయ్, లోకేశ్, పురేందర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

రక్తదానం చేస్తున్నయువ కులు

ఇంటింటా చుక్కల మందు పంపిణీ

శాఖాపురంలో ఇళ్ల వద్ద చుక్కల మందు వేస్తున్న సిబ్బంది

పెబ్బేరు, మార్చి 4: మండలంలో ఆయా గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రెండోరోజు సోమవారం ఇంటింటా చుక్కల మందు పంపిణీ చేశారు. పోలియో కేంద్రాలకురాని వారిని గుర్తించి వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మండలంలో ఐదేండ్లలోపు పిల్లలు 6,610మంది ఉండగా మొదటి రోజు 6,235 మందికి చుక్కల మందు వేశారు. మిగిలిపోయిన వారికి మందు వేసే కార్యక్రమం కొనసాగుతున్నదని వైద్యసిబ్బంది తెలిపారు.

రెండో రోజూ పల్స్‌పోలియో

గద్వాలటౌన్, మార్చి 4 : జిల్లాలో చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం కొనసాగుతున్నది. రెండో రోజు సోమవారం ఆశ కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ పిల్లలకు చుక్కల మందును పంపణీ చేశారు. కార్యక్రమాన్ని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ, వైద్యాధికారులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇంకా చుక్కల మందును వేయించుకోని పిల్లలుంటే తల్లిదండ్రులు వెంటనే వేయించాలని కోరారు. ఇప్పటి వరకు 95శాతం లక్ష్యం పూర్తయ్యిందని చివరిరోజు వందశాతం పూర్తి చేస్తామని ఆమె చెప్పారు.

నేటినుంచి రేణుకాఎల్లమ్మ జాతర

గట్టు, మార్చి 4 : చాగదోణ రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలు 5వ తేదీ మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అదే రోజు రాత్రి రథోత్సవాన్ని నిర్వహించనున్నారు. జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి దేవస్థాన కమిటీ, గ్రామ పెద్దలు ఏర్పాట్లు చేశారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమయ్యే ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగులతో అలంకరించారు. రథాన్ని చక్కగా ముస్తాబు చేశారు. ఈ ఉత్సవాలకు తెలంగాణ, రాయలసీమ, కర్ణాటక, మహారాష్ట్రలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు వస్తారు.

జాతర సందర్భంగా క్రీడాపోటీలు..

జాతర సందర్భంగా 6వ తేదీ బుధవారం జిల్లా స్థాయి మూడుబండ్ల గిరక పోటీలను నిర్వహించనున్నారు. 7వ తేదీ గురువారం ఒంటి బండి గిరక పోటీలు, సందెరాళ్లు ఎత్తే పోటీలను నిర్వహిస్తారు. విజేతలకు నగదులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

11 నుంచి ఆత్మకూరు జాతర

ఆత్మకూరు, మార్చి 4: ఈనెల 11 నుంచి ఆత్మకూరు పరమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం కమిటీ ప్రతినిధులు తెలిపారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆరంభమయ్యే జాతర మహోత్సవాల్లో 11న మొదటి సవారి, 12న రెండో సవారి, 13న మూడో సవారి(రథోత్సవం) నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడు రోజుల రథోత్సవాల అనంతరం దాదాపు 10రోజులపాటు జాతరను బ్రహ్మాండంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. సాక్షాత్తు స్వయంభూ పరమేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలి

కొత్తకోట, మార్చి 4 : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరిస్తూ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పెట్టాలన్న సీఎం నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని అంగన్‌వాడీ టీచర్ల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 60 శాతం అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు లేవని, మరుగుదొడ్లు, మంచి నీటి సౌకర్యం, విద్యుత్, ప్రహరీ లేవన్నారు. పది సంవత్సరాలైన ఆరోగ్య లక్ష్మి మెస్ చార్జీలు పెంచలేదన్నారు. కేంద్రాల్లో బీరువాలు, టెబుల్స్‌లు, కుర్చీలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని, సరిపడా వంట పాత్రలు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యత లేకుండా పోయిందని, కోడిగుడ్లు ప్రభుత్వం సరఫరా చేస్తున్నా 50గ్రాముల గుడ్లు అసలు సరఫరా చేయడం లేదన్నారు. గ్యాస్ బిల్లు, కేంద్రాల అద్దె, టీఏ, డీఏ వంటివి ఇవ్వడం లేదని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వనజ, సాయిశ్రీ, ప్రసన్న, కళావతి, బాలీశ్వరమ్మ, అన్నపూర్ణ, దీనమ్మ, తస్లీమా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్/గద్వాల అర్బన్, మార్చి 4 : హైదరాబాలోని పబ్లిక్ స్కూల్ (బేగంపేట,రామంతపురం)లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ 1వ తరగతిలో ప్రవేశాల కోసం వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లా గిరిజన బాల, బాలికల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని గిరిజన , ఎరుకల విద్యార్థులు దరఖాస్తుతో అన్ని ధ్రువీకరణ పత్రాల జిరాక్స్‌పై అటెస్ట్ చేయించి ఈనెల 11వ తేదీ సాయంత్రం 5గంటల లోగా కలెక్టరేట్‌లో రూమ్ నెంబర్ 118లో జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.లక్షా50వేలు, పట్టణ ప్రాంతం వారు రూ.2లక్షలకు మించకూడని వారు అర్హులని తెలిపారు. కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు సంబంధిత తాసీల్దార్ల నుంచి మీ సేవ ద్వారా పొంది ఉండాలని, దరఖాస్తు ఫారంలు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో పొందవచ్చని తెలిపారు. జూన్ 1, 2017 నుంచి మే 31, 2018 మధ్య కాలంలో జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 14న ఉదయం 11గంటలకు కలెక్టరేట్‌లో లాటరీ పద్ధతిన విద్యార్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. వివరాలకు 8523073971 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కొత్తకోట, మార్చి 4 : అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నాగోల్‌లో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు గంజి రాజమౌళి, ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ మహిళలు ఆదిశక్తి అని, మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే రాష్ట్రం, దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే మహిళా బిల్లును ఆమోదించాలన్నారు. అనంతరం ఎంపీపీ గుంతమౌనికను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీగుం తమౌనికనుశా లువాతో సన్మానిస్తున్న నిర్వాహకులు

జిల్లావ్యాప్తంగా 381మంది గైర్హాజరు

వనపర్తి టౌన్, మార్చి 4 : జిల్లావ్యాప్తంగా సోమవారం నిర్వహించిన ఇంటర్ పరీక్షల్లో 381మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో మద్దిలేటి తెలిపారు. జనరల్ విభాగంలో 6,202 మందికి గానూ 5,912మంది హాజరు కాగా 290 గైర్హాజరయ్యారు. ఒకేషనల్‌లో 1,232మందికి గానూ 1,141మంది హాజరు కాగా 91 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. బాటనీ పేపర్-1, మ్యాథ్స్ 1ఏ, బాటనీ, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టుల్లో పరీక్షలు కొనసాగగా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

గోపాల్‌పేట, మార్చి 4 : రేవల్లి మండలంలోని చెన్నారంలో సామాజిక విజ్ఞాన కళాశాల హైదరాబాద్, సైఫాబాద్‌కు చెందిన విద్యార్థుల నిర్వహించిన ఎన్ఎస్ ఎస్ శిబిరం సోమవారం ముగిసింది. ముగింపు సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన రకరకాల వస్తువులను ప్రదర్శించి, వాటి గురించి గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో డీఎస్ఏ డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ విజయలక్ష్మి, ఎంపీటీసీ వల్లమ్మ, రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాగునీటి బోర్ల పరిశీలన

మానవపాడు, మార్చి 4: వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు కలెక్టర్ ఆదేశానుసారం అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ మూతబడిన బోర్లను పరిశీలించి వాటిని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. సోమవారం మండలంలోని చిన్నపోతులపాడు, పెద్దపోతులపాడులో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఏఈ రాఘవేందర్ పర్యటించి మూసివేసిన బోర్లల్లో నీటి లభ్యతను పరిశీలించారు. వేసవిలో మరో నెలకు సరిపడే నీటి నిల్వలు ఉన్నాయని, అందుకు తగినట్టుగా ముందు జాగ్రత్త చర్యగా బోర్లను పరిశీలించి గ్రామాల్లో నీటిసరఫరా చేపట్టేందుకు బోర్లను పరిశీలించినట్లు ఏఈ తెలిపారు. గ్రామంలో రెండు బోర్లు వినియోగంలో లేవని, వాటి ద్వారా నీటి సరఫరా కొనసాగే అవకాశం ఉందని వాటికి మోటర్లు బిగించి నీటి సరఫరా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

ఇరుముడితోశ్రీ శైలంబ యలుదేరినశి వస్వాములు

అయిజ, మార్చి 4: మండలంలోని ఉప్పల శివనామస్మరణతో మార్మోగింది. సోమవారం గ్రామంలోని ఉమామహేశ్వరస్వామి ఆలయంలో పరమశివుడికి అభిషేకం, అర్చనలు చేసిన అర్చకులు, ఇరుముడి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల దీక్ష, అర్ధ మండల దీక్ష స్వీకరించిన శివస్వాములు నియమనిష్టలతో పరమశివుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇరుముడితో శ్రీశైలం వెళ్లి భ్రమరాంబిక, మల్లికార్జునస్వామిని దర్శించుకొని (ఇరుముడి) దీక్ష విరమించి గ్రామానికి చేరుకోనున్నారు. ఇరుముడి కార్యక్రమం భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. 30మంది శివస్వాములు శ్రీశైలం బయలుదేరగా సాగనంపారు.

శివనామస్మరణతో మార్మోగిన మల్దకల్

మల్దకల్, మార్చి 4 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో గల శివాలయంలో సోమవారం శివస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి మహోత్సవాన్ని నిర్వహించారు. తలపై ఇరుముడి పెట్టుకొని శివస్వాములు గ్రామంలోని దశమి కట్ట వద్ద గల వీరభద్ర స్వామి ఆలయం వరకు శివనామస్మరణతో ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం గ్రామంలో తిరిగి శ్రీశైలానికి బయలుదేరారు. కార్యక్రమంలో శివస్వాములతో పాటు మహిళలు, పాల్గొన్నారు.

రాజోళి మండలం నుంచి..

రాజోళి, మార్చి 4: మండలకేంద్రంలో శివమాల ధరించి 41రోజులు నియమనిష్టలతో పూజలు చేసిన మాలధారులు సోమవారం గురుస్వాములతో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీశైలం యాత్రకు బయలుదేరారు. ఇరుముడితో శివనామస్మరణతో ప్రధాన వీధుల్లో వస్తున్న స్వాములకు మహిళలు పూలతో స్వాగతం పలుకుతూ శ్రీశైలయాత్రకు సాగనంపారు.

అయిజ:శ్రీశైల ంబ యలుదేరినఉ ప్పలశి వస్వాములు

రాజోళి నుంచి శ్రీశైలానికిబ యలుదేరినశి వస్వాములు

విస్తృతోపన్యాసంతో జ్ఞానం పెంపు

గద్వాలటౌన్, మార్చి 4: విస్తృతోపన్యాసంతో విద్యార్థులకు మరింత జ్ఞానం పెరుగుతుందని ఎంఏ ఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కలందర్ పాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ కళాశాలలో సోమవారం తెలుగు, ఇంగ్లిష్, ఎకనామిక్స్, మ్యాథ్స్, జువాలజీలపై విస్తృతోపన్యాసం నిర్వహించారు. వనపర్తి, గద్వాల కళాశాలలకు చెందిన అధ్యాపకులు ఆయా సబ్జెక్టులోని వివిధ అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వారిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ప్రతి విద్యార్థి ఉపన్యాసం ఇవ్వడం అలవర్చుకోవాలని ప్రిన్సిపాల్ కలందర్‌పాషా సూచించారు. కార్యక్రమంలో ఉపన్యాసకులు స్రవంతి, రాజేశ్వరి, వెంకటప్రసాద్, మన్నెమన్న, సత్తెమ్మ, శ్రీపతినాయుడు పాల్గొన్నారు.

తప్పిన ప్రమాదం

వనపర్తి, మార్చి 4 : పట్టణంలోని వల్లభ్‌నగర్ 33వ వార్డులో సోమవారం విద్యుత్ ఇనుప స్తంభం శిథిలమై పక్కకు ఒరిగిపోవడం, ఆ సమయంలో చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పినట్లు అయ్యిందని వార్డు కౌన్సిలర్ అలేఖ్యాతిరుమల్ తెలిపారు. ప్రమాద ఘటనా తెలిసిన వెంటనే కౌన్సిలర్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌తో కలిసి విద్యుత్ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి విద్యుత్ సరఫరాను నిలిపివేయించి, ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ అధికారులు పట్టణంలో ఎక్కడెక్కడా ఐరన్ పోల్స్ ఉన్నాయో గుర్తించి వాటిని తొలిగించి సిమెంట్ పోల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. వల్లభ్‌నగర్‌లో స్తంభం తొలిగించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఘటనా స్థలానికి ఆలయ చైర్మన్ రఘునాథ్‌చార్యులు, బీఆర్ఎస్ నాయకులు నీల స్వామి, శేఖర్ విద్యుత్ అధికారులు ఉన్నారు.

ఇంట్లో చోరీ : నగదు అపహరణ

గోపాల్‌పేట, మార్చి 4 : గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి నగదు అపహరించుకుపోయిన ఘటన రేవల్లి మండలంలోని శానాయిపల్లిలో చోటు చేసుకున్నది. ఏఎస్సై మల్లయ్య కథనం ప్రకారం గ్రామానికి చెందిన నాగయ్య అతని భార్య దేవమ్మ కలిసి ఆదివారం ఉదయం నాగర్‌కర్నూల్ మండలం బొందలపల్లికి బంధువుల వద్దకు వెళ్లారు. ఇది అదునుగా భావించిన గుర్తుతెలియని వ్యక్తులు అదేరోజు రాత్రి ఇంటి తాళం విరగొట్టి ఇంట్లోకి చొరబడి నగదు ఎత్తుకెళ్లారు. ఇంటి యజమాని అతడి భార్య సోమవారం ఉదయం ఇంటికి రాగా ఇంటి తాళం విరిగి ఉండటం గమనించారు. అనుమానంతో ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో దాచుకున్న రూ. 90వేలు మాయమయ్యాయి. దీంతో నాగయ్య పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

పోలీస్ ప్రజావాణికి